తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
07 నవంబర్ 2024
పేజీలు : 08
Follow :

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు

# ప్రజలు సహకరించాలి..

- అర్హులైన ప్రతి వరద బాధిత కుటుంబానికి పరిహారం అందేలా చర్యలు..
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్..



**ఖమ్మం రూరల్, నవంబర్ 06 (జనంసాక్షి):** ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నందు ప్రజలు పాల్గొని వివరాలు అందించి సహకరించాలని, దీని వల్ల పథకాలు రద్దు అవుతాయని ఎటువంటి అపోహలు వద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్పష్టం చేశారు.బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పెద్దతండలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన, పెద్దతండలో వరద వల్ల నష్ట పోయిన బాధితులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పెద్ద తండలో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. నవంబర్ 6 నుంచి 8 వరకు హౌస్ లిస్టింగ్ పూర్తి చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబ వివరాలు సేకరించాలని ఆయన తెలిపారు. సర్వే కు సంబంధించి పక్కాగా షెడ్యూల్ రూపకల్పన చేయాలని, ఏ రోజు ఎక్కడ సర్వే చేపట్టేది ముందుగా సమాచారం ఇవ్వాలని, కావాల్సిన వివరాలు సిద్ధం చేసుకునేలా చూడాలని కలెక్టర్ అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వల్ల ప్రజలకు ఎటువంటి పథకాలు రద్దు చేయడం జరగదని, ప్రజల కోసం మరిన్ని సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికల రూపకల్పన కోసం మాత్రమే ఈ సర్వే చేపడుతున్నామని, ఎటువంటి అపోహలు లేకుండా ప్రజలు పూర్తి వివరాలు అధికారులకు అందించి సహకరించాలని కోరారు. అనంతరం వరద నష్టపోయిన బాధితులు జిల్లా కలెక్టర్ ను కలిసి తమకు నష్టపరిహారం అందలేదని, పూర్తిగా నష్టపోయామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో దాదాపు 25 వేల కుటుంబాలకు వరదల వల్ల నష్టపోయిన కారణంగా పరిహారం అందించామని, పెద్దతండాలో సైతం 838 కుటుంబాలకు పరిహారం అందిందని తెలిపారు. పరిహారం అందని కుటుంబాలు దరఖాస్తు సమర్పిస్తే, తిరిగి అధికారులచే విచారించి అర్హులకు తప్పనిసరిగా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏ ఒక్కరు పరిహారం విషయంలో ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతిఒక్కరికి అందజేస్తామని కలెక్టర్ అన్నారు. జ్యోతి అనే మహిళ తన పశువులు, మేకలు వరదల వల్ల కొట్టుకొనిపోయాయని, వాటికి పరిహారం అందలేదని తెలియజేయగా, విచారించి పరిహారం అందేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఖమ్మం రూరల్ ఎంపిడిఓ కుమార్, ఎన్యుమరేటర్ సాలెహ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్

**భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 6 (జనంసాక్షి) :** ఈనెల 8 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటన ఏర్పాట్లను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , వేముల వీరేశం కలెక్టర్ ఎం హనుమంతరావు, పర్యవేక్షించారు . నవంబర్ 8 ముఖ్యమంత్రి జన్మదిన పురస్కరించుకొని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శన అనంతరం, మూసి పునర్జీవంకై ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమానికి, ప్రజలకు అవగాహన తో పాటు పరివాహక ప్రాంతాలలో సాగించే జీవనములో ఎదుర్కొంటున్న సమస్యలు ఏర్పడినటువంటి ఇబ్బందికర పరిస్థితులు పై పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులతో మాట్లాడేందుకు , వలిగొండ మండలం సంగెం మూసి పరివాహక ప్రదేశంలో సభాస్థలి ఏర్పాటు చేశారు. సుమారు 40 నుంచి 50 వేల వరకు జనం వచ్చేందుకు అణువుగా ఏర్పాట్లు చేపట్టారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను తెలుసుకుంటూ సాగే పాదయాత్రకు కావలసిన అన్ని రకాల భద్రతా చర్యలతో పాటు ఏర్పాట్లను సమీక్షించారు పర్యవేక్షణలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

### రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు

### కొనుగోలు కేంద్రాలలో పత్తి విక్రయించాలి



**చిట్యాల సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** చిట్యాల పట్టణంలోని ఉరుమడ్ల రోడ్డు నందు కృష్ణ కాటన్,ఆరెగూడెం ప్రగతి కాటన్,పెద్దకాపర్తి శ్రీ కృష్ణ కాటన్ మిలులలో సీసీఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డితో కలిసి ప్రారంభించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ రైతులు పత్తిని దళారుల వద్ద అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన ధరను పొందగలరని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము

మిగతా 2లో..

## మహిళా ఓటరుల శాతం గణనీయంగా ఉందని సంతృప్తి

- జిల్లాలో అధికంగా ఓటరు నమోదు
- జనవరి 6 న తుది ఓటరు జాబితా విడుదల
- పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి ఇంటిని సర్వే చేయాలి
- బూత్ లెవెల్ అధికారుల ద్వారా ప్రతి ఇల్లు సర్వే చేయించాలి
- వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ జాబితా సమీక్ష
- కలెక్టర్ హనుమంతరావు తో ఎన్నికల జాబితా పరిశీలకులు ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్



**భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 6 (జనంసాక్షి)** ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో బాగంగా జిల్లా ఎన్నికల జాబితా పరిశీలకులు ,ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ పారదర్శకంగా ఉండాలని ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ హను మంతు రావు ఎన్నికల జాబితా పరిశీలకులు అహ్మద్ నదీమ్ కు జిల్లా గురించి వివరించారు..వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పై సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పరిశీలకులు మాట్లాడుతూ పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి ఇంటిని సర్వే చేయాలని ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమీక్షిస్తూ బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా ప్రతి ఇల్లు సర్వే చేయాలని, ఓటరు జాబితా సవరణపై, యాప్ వినియోగంపై బూత్ లెవెల్ ఆఫీసర్లకు పూర్తిస్థాయి అవగాహన ఉండాలని సూచించారు..ఫామ్ 6, 7, 8 దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చూడాలని తెలిపారు. ఎ.ఆర్.ఓ లు, ఎ.ఇ.ఆర్.ఓ లు ప్రతి పోలింగ్ స్టేషన్ ను నిర్ణీత సమయంలో తనిఖీ చేయాలని సూచించారు. సర్వేలో కుటుంబాల వివరాలు, అడ్రస్ లు సరిగా పరిశీలించాలని, ఫోటోలు, అడ్రసుల ను, కొత్త పోలింగ్ కేంద్రాలకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ లెవల్ అసిస్టెంట్లను నియమించేలా రాజకీయ పార్టీలకు తెలుపాలని, డ్రాఫ్ట్ ఎలక్టోరల్ జాబితాలను రాజకీయ పార్టీలకు అందించాలని తెలిపారు. ఈ నెల 9, 10 వ తేదీలలో స్పెషల్ క్యాంపెనింగ్ డే ఉన్నందున ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. జిల్లాలో ఎక్కువగా ఓటరు నమోదు నమోదు అయిందని తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలో 2,21,589 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారని, ఆలేరు లో 2,36,837 మొత్తం కలిపి జిల్లాలో 4,58,426 మంది ఓటర్లుగా నమోదు కావడం జరిగింది. సర్వీస్ ఓటర్లుగా భువనగిరి నియోజకవర్గంలో 56, ఆలేరు నియోజకవర్గంలో 106 మొత్తం 162 మంది సర్వీస్ ఓటర్లుగా నమోదు కావడం జరిగిందన్నారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలలో మహిళా ఓటర్ల శాతం ఘననీయంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. అక్టోబర్ 29,2024 నుండి నవంబర్ 28,2024 వరకు ఓటరు గా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఓటర్ల తుది జాబితా జనవరి 6, 2025 రోజున తుది ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, మండల తహసిల్దార్ లు, ఎలక్షన్ సెల్ సిబ్బంది ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

తెలంగాణ రైతాంగానికి ఎల్లవేళలా వెన్నుదన్నుగా ఉంటూ రైతును రాజు చేయాలని కృతనిచ్చేయంతో ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా నాయకులు పోకల దేవదాసు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నర్సింహా,మాజీ ఎం సి చైర్మన్ కాటన్ వెంకన్న,కందిమల్ల శిశుపాల్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ చిన్న మల్లయ్య,మార్కెటింగ్ అధికారి జానయ్య,నాయకులు దుబాక అమరేందర్ రెడ్డి,కనుకదుర్గ దుర్గ గుడి చైర్మెన్ మారగోని ఆంజనేలు, పిఏసిఎస్ చైర్మెన్ ఏనుగు రఘుమా రెడ్డి,నర్ర మోహన్ రెడ్డి,రైతు సంఘ అధక్షులు అదెల లింగ రెడ్డి,ఏదులపురి కృష్ణ,నమ్మల విజయ్,కోనేటి యాదగిరి బట్టు ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన పటిష్ఠ భద్రత ఏర్పాట్లు

### నాయకులు ప్రజలు సహకరించాలి

### రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు




భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 6 (జనంసాక్షి)

ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ,కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు. భువనగిరి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర తో పాటు ఇతర జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ,రాజకీయ నాయకులు విలేకరులతో తో మాట్లాడారు. ప్రాంత అభివృద్ధి కై చేపడుతున్న కార్యక్రమానికి జనం అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

వలిగొండ మండలం సంగెం వద్ద మూసి పరివాహక ప్రదేశంలో, జరిగే సమావేశానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అన్ని వైపులా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మూసి పరివాహక ప్రాంతం లో సుమారు 70 కిలోమీటర్ల వరకు పాదయాత్రకు ,ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా గోకారం, బొల్లెపల్లి, నాగిరెడ్డిపల్లి పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎస్కార్ట్ ఇతర వాహనాలకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా, పార్కింగ్ అనువైన ప్రదేశాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా సుమారు 30 నుంచి 40 వేల వరకు జనం వచ్చే అవకాశాలు ఉన్నందున కావలసిన పటిష్టమైన బందోబస్తు కోసం అన్ని రకాల పోలీసుల వ్యవస్థలను అందుబాటులో మోహరిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా నాయకులు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ముఖ్యమంత్రికి వినతి పత్రాలు సమర్పించే అంశంలో ఏమైనా ఫిర్యాదుల కు అవకాశాలను బట్టి సహకరించాలని కోరారు.

సభాస్థలి కి నలువైపులా అధికారులతో ప్రత్యేక ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు.



## రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది..

### రాంబాబు అడిషనల్ కలెక్టర్

తుంగతుర్తి నవంబర్ 6 (జనం సాక్షి)

రైతు పండించిన ప్రతి దాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఈ విషయంపై రైతులు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) రాంబాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని రామన్నగూడెం ఐకెపి సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ధాన్యాన్ని కాంటావేసి తూకం వేశారు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఐకెపి నిర్వాహకులపై ఉందన్నారు రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలన్నారు. ఐకెపి సెంటర్లలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సంబంధిత అధికారులతో గానీ తాసిల్దారు కు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు ప్రభుత్వము సన్నవోడ్లకు మాత్రమే 500 రూపాయలు బోనస్ ప్రకటించిన అన్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని నేటి నుండి ప్రారంభమైన కుల గణన సామాజిక ఆర్థిక సర్వే గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానందం. ఎంపీడీవో శేషు కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారులు ఏపీఎం రాంబాబు తో పాటు రైతులు ఐకెపి నిర్వాహకులు పాల్గొన్నారు.



## బీసీ కులగణన సర్వే పక్రియను ప్రారంభించిన ప్రభుత్వ విప్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 6 (జనం సాక్షి ):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభ్యున్నతి కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బీసీ కులగణన సర్వే పక్రియను బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా బీసీల న్యాయమైన డిమాండ్ ను గత పాలకులు పట్టించుకోలేదని బీసీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం బీసీ కుల గణన కార్యక్రమం చేపట్టి వారికి రాజకీయంగా ప్రాధాన్యత ఇచ్చేందుకు కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబనికి సంబంధించిన సర్వే ను ఈ పక్రియ లో నిర్వహిస్తారని వివరించారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గంగాధర్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, బిట్టు సరోజా హరీష్, యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మదర్ డైరీ డైరెక్టర్లు కల్లేపల్లి శ్రీశైలం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కానుగు బలరాజు గౌడ్, పట్టణ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్ పాల్గొన్నారు.



## సిపిఐ వందవ ఆవిర్భవ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### నెల్లికంటి సత్యం జిల్లా కార్యదర్శి

మర్రిగూడ, నవంబర్ 6,( జనంసాక్షి)

కార్మిక రైతాంగ హక్కుల కోసం సామ్రాజ్యవాదం వ్యతిరేకంగా పోరాడుతున్న అసమాన త్యాగాలు చేసిన సిపిఐ వంద ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు, బుధవారం రోజున సిపిఐ మర్రిగూడ మండల సమితి సమావేశము జరిగినది ,ఈ సమావేశంలో సత్యం మాట్లాడుతూ ఆర్థిక అసమానతలు లేని దోపిడీ లేని సమాజం నిర్మించాలని అసమాన త్యాగాలు చేస్తూ కార్మిక కర్షక రాజ్యం కోసం పోరాటం చేస్తున్న సిపిఐ పార్టీ సుదీర్ఘ ప్రయాణం సాగిస్తుందని అన్నారు, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మాతము విభజన చేస్తూ కార్పొరేట్ వర్గాలకు దేశాన్ని తాకట్టు పెడుతూ సామాన్య ప్రజల పై భారాలు మోపుతుందని అన్నారు, రాజ్యాంగ విలువలని తుంగలో తొక్కి నిర్బంధాలతో పరిపాలన సాగిస్తున్నారని అన్నారు, కాంగ్రెస్ పార్టీ కుల గణనను చేయడం హర్షించదగ్గ పరిణామం అని సామాజిక ఆర్థిక వెనుకబడిన వర్గాల. గణాంకాలు డేటాను బహిరంగపరచాలని డిమాండ్ చేశారు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను ముఖ్యంగా రైతు బంధు పూర్తిగా రుణమాఫీ ఆసరా పెన్షన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు ,సిసిఐ వాళ్ళు తేమశాతం పేరుతో రైతులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పార్టీని పూర్తిగా కొనుగోలు చేయాలని ఎలాంటి కొరియర్ పెట్టకుండా కొనుగోలు జరగాలని డిమాండ్ చేశారు ,ఈ సమావేశానికి రఘుమయ్య అధ్యక్షత వహించారు ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఈదుల భిక్షం రెడ్డి, సహాయక కార్యదర్శి బి సురేష్ ,మండల పార్టీ నాయకులు బూడిద శేఖర్, నిరంజన్, గిరి ,బాలకిషన్, మహేందర్ ,వెంకట్రాం నరసింహ, అంజయ్య ,పొట్టగిరి తదితరులు పాల్గొన్నారు..



## పిల్లలకు సమయానికి రోగ నిరోధక టీకాలు ఇవ్వాలి

### చైల్డ్ హెల్త్ అండ్ ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ

రామన్నపేట, నవంబర్ 6 (జనంసాక్షి):

పిల్లలకు సమయానికి రోగ నిరోధక టీకాలు ఇవ్వాలని చైల్డ్ హెల్త్ అండ్ ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ తెలిపారు. బుధవారం సిరిపురం, ఎల్లంకి సబ్ సెంటర్లను విజిట్ చేశారు. అనంతరం మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మీటింగ్ నిర్వహించి ఏఎన్ఎం లకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశువు పుట్టినప్పటి నుంచి పదేళ్లు వచ్చేవరకు పిల్లలకు వ్యాక్సినేషన్ సమయానికి ఇవ్వడం వల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరిగి ప్రమాదకరమైన జబ్బుల బారిన పడకుండా ఉండవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారి డాక్టర్ అశ్విని కుమార్, సి హెచ్ ఓ చంద్రకళ ఆరోగ్య బోధకుడు గోపాల్, సబ్ సెంటర్ల ఎం.ఎల్.హెచ్.పి లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి పదవి కోసం మల్లన్న చిల్లర వేషాలు..

## బేషరతుగా క్షమాపణ చెప్పకపోతే జిల్లాలో తిరగనియం:కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్

**మిర్యాలగూడ, నవంబర్ 06, (జనంసాక్షి)**
మంత్రి పదవి కోసమే తీన్మార్ మల్లన్న చిల్లర వేషాలు వేస్తున్నాడని, ముఖ్యమంత్రిని మంత్రులను తిడితే పదవి వస్తుందన్న భ్రమలో మితిమీరిన వ్యాఖ్యలు చేస్తున్న తీన్మార్ మల్లన్న బేషరతుగా క్షమాపణ చెప్పకపోతే జిల్లాలో అడుగుపెట్టనీయమంటూ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం పట్టణంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ బీసీ హక్కుల కోసం ఏనాడూ మాట్లాడని మల్లన్న ఇప్పుడు బీసీల కోసం పోరాడుతామనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీసీ గర్జన అంటూ సభను ఏర్పాటు చేసి బీసీల సమస్యలపై ప్రస్తావించకుండా, కేవలం జిల్లా మంత్రులను స్థానిక ఎమ్మెల్యేను కులం. దుర్భాషలాడటమే పనిగా పెట్టకోవడం మల్లన్న బ్లాక్ మెయిల్ నైజంను బయటపెడుతుందన్నారు. సామాజిక సేవలతో నియోజకవర్గ ప్రజల అశేషభిమానంతో ఎమ్మెల్యేగా గెలిచిన బి ఎల్ ఆర్ పై నోటికి వచ్చినట్లు మాట్లాడటం సరి అయింది కాదన్నారు. ఇదే ఎమ్మెల్యే బిఎల్ఆర్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని నీ స్టూడియోలోకి పిలిచి గొప్ప వాళ్ళని చెప్పింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. పదవుల కోసం వారిని కాక పట్టి, ఈరోజు మంత్రి పదవిని ఆశిస్తూ వారిని దూషించడం నీ బ్రోకర్ వ్యవహారానికి తార్కాణమని అన్నారు. కలిసిమెలిసి ఉన్న జిల్లా రాజకీయాల్లో చిచ్చుపెట్టిన తీన్మార్ మల్లన్న, ఇక్కడ సభ ఏర్పాటు చేసిన నాయకుడు బే షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లాల తిరగనియ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రామకృష్ణ (ఆర్ కె ), కొమ్ము రాజా, నూకపంగ మోహన్, బత్తుల చిన్న,, గూడపూరి శ్రీనివాస్, గణేష్, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.



## సర్వే విజయవంతం కావాలని జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న లింగంగౌడ్

**మిర్యాలగూడ,నవంబర్ 06,(జనంసాక్షి)**
నేటి నుండి ప్రారంభమైన సమగ్ర కుటుంబ కులగణనన సర్వే ఎలాంటి ఆటంకాలు జరగకుండా విజయవంతం కావాలని జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీల లెక్కలు తేలితేనే బీసీలకు రావాల్సినటువంటి వాటా, హక్కులు, విద్య,ఉద్యోగ రిజర్వేషన్లు అనేకమైనటువంటి రంగాల్లో బీసీలు అభివృద్ధి చెందే అవకాశమున్నదని అందుకు బీసీల కోట కావాలంటే బీసీల డేటా అవసరమని ఎన్నోసార్లు న్యాయపరంగా కోర్టులు నివేదించిన సందర్భంగా గత దశాబ్ద కాలంగా కులగణనను చేపట్టాలని దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమం చేపట్టిన ఆందోళన భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కులగణనను చేపట్టినందువల్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ కుటుంబ సర్వేను సమగ్రంగా స్పష్టంగా లెక్కించాలని కోరారు. బీసీలకు అద్భుతమైన ఫలితాలు అందించే విధంగా ఈ సర్వే ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.



## కామినేని ఆసుపత్రిలో చిన్న పిల్లల వైద్య సేవలపై ప్రత్యేక సమావేశం

**నార్కట్ పల్లి సెప్టెంబర్ 06 (జనంసాక్షి)**
నార్కట్ పల్లి మండలం కామినేని మెడికల్ కళాశాలలో చిన్నపిల్లల వైద్యం చిన్నారులకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించడంలో నవంబర్ 8న కామినేని హాస్పిటల్ లో నియోనాటాలజీలో ఎవాల్వింగ్ ప్రాక్టీసెస్ – ఎ కోలాబరేటివ్ అప్రోచ్ అని ప్రత్యేక వైద్య సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నలుమూలల నుండి అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొని ఆధునిక వైద్య పద్ధతులపై తమ విలువైన జ్ఞానాన్ని పంచుకోనున్నారు.ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు భవిష్యత్తులో తమ శిష్యులు ఆరోగ్యానికి మరింత మెరుగుపరుచుకునేందుకు అవసరమైన జాగ్రత్తలు అవగాహన పొందవచ్చు. కామినేని ఆసుపత్రి తల్లి శిశు ఆరోగ్య సంరక్షణలో విశేష ప్రాధాన్యతను ఇచ్చి సమాజానికి మరింత సహాయ పడాలని లక్ష్యంతో ముందు సాగుతుంది.

## కనకదుర్గ దేవి ఆలయ గోపురం, వసతి గది నిర్మాణానికి శంకుస్థాపన

**పెన్ పహాడ్ నవంబర్ 06 (జనంసాక్షి) :**
మండల పరిధిలోని లింగాల గ్రామంలో దాతల సహకారంతో నిర్మించిన కనకదుర్గ దేవాలయంపై గోపురం, ఆలయం ఎదుట వసతి గది నిర్మాణానికి బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ కేసిరెడ్డి కోటిరెడ్డి ఆధ్వర్యంలో పురోహితులు, వేద పండితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆలయ నిర్మాణాలకు దాతలు సహకరించాలని కోరారు. దాతల సహకారంతోనే ఆలయ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నల్లపు వెంకటేశ్వర్లు, మామిడి శ్రీనివాస్, దాచేపల్లి భరత్, నూకల వెంకటేశ్వర్లు, మజ్జిగ నర్సిరెడ్డి, దాచేపల్లి యాదగిరి, మల్లేపల్లి దుర్గారావు, దొంగరి గోపి కృష్ణ, కైరోజు రామాంజనేయులు, మామిడి సర్వయ్య ,బట్టిపెల్లి సైదులు, సలిగంటి అంజయ్య, కొన్నె ఆంజనేయులు,దూదిపాల కోటయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు..



## పనిచేసే దిన కూలీలకు వేతనాలు పెంచాలి



**హుజూర్ నగర్ , నవంబర్ 6 (జనంసాక్షి):**
ఈనాడు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా రైస్ మిల్లు లో రోజు వారిగా పని చేసి దిన కూలీలకు వేతనాలు కూలి పెంచాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి రైస్ మిల్లర్లు ను కోరారు. బుధవారం రైస్ మిల్లర్స్ ఏరియాలో దిన కూలీల జనరల్ బాడీ సమావేశం సామల కోటమ్మ , ఎంకమ్మ అధ్యక్షతన జరిగింది. బుధవారం ఈ సందర్భంగా రోషపతి మాట్లాడుతూ రైసుమిల్లర్స్ తో గతంలో చేసుకున్న అగ్రిమెంట్ రెండు సంవత్సరాల అగ్రిమెంట్ డిసెంబర్ 2024 నాటికి పూర్తి అవుతున్నందున తిరిగి అగ్రిమెంట్ చేసుకోనుటకు మిల్లర్స్ అసోసియేషన్ కి డిమాండ్స్ కోరికల పత్రాన్ని ఇవ్వాలని, సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. గతంలో ఉన్న కూలి పై 50% అలవెన్సులు పెంచాలని వీటితోపాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్ల యూనియన్ నాయకులు జోగి వెంకన్న, దిన కూలీల యూనియన్ అధ్యక్షురాలు సాముల ,కోటమ్మ, చింతల వెంకమ్మ , బుజ్జి స్వరూప , సునీత, కోటేశ్వరి , చంద్రకళ , రమణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో

### కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

### నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేన్నమనేని రవీందర్రావు

**మర్రిగూడ, నవంబర్ 6, ( జనం సాక్షి)**
సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఐతగొని లక్ష్మి కి 18,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్క మంజూరు అయింది, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేన్నమనేని రవీందర్రావు చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేశారు, ఈ సందర్భంగా రవీందర్రావు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రావు ,దామోదర్ రావు ,బీనగోని యాదయ్య ,బండి హనుమంతు ,కోత లొంకయ్య ,సిరిపంగి శ్రీను ,కొండ యాదయ్య , భాగ్యమ్మ , సత్తయ్య తదితరులు పాల్గొన్నారు





## పోనుగుటి అంజన్ రావు పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

**మర్రిగూడ, నవంబర్ 6,( జనం సాక్షి )**
మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన పోనుగుటి అంజన్ రావు గుండెపోటుతో బుధవారం మరణించడం జరిగింది, ఆయన భౌతిక గాయానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగన్, మర్రిగూడ మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు,

## టీడీపీ అడ్ హక్ కమిటీ సభ్యులుగా సైదులు గౌడ్

**మిర్యాలగూడ, నవంబర్ 06(జనం సాక్షి)**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం నల్లగొండ పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులుగా పోగుల సైదులు గౌడ్ గారిని నియమించారు. అనంతరం పోగుల సైదులు గౌడ్ మాట్లాడుతూ తనకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణాలో పార్టీకి పూర్వ వైభవం సాధనకు తన వంతు కర్తవ్యం నిర్వర్తిస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన బక్కన నరసింహులు, నన్నూరి నర్సిరెడ్డి, నెల్లూరి దుర్గాప్రసాద్, జడ రాములు యాదవ్ గార్లకు కృత్ఞతలు తెలియజేసారు.





## నేడు పాఠశాల స్థాయి చెకుముకి ప్రతిభా పరీక్ష

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
చిన్నారుల విజ్ఞాన సముపార్జనకు వారధిగా చెకుముకి ప్రతిభా పరిక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు.నేడు నిర్వహించే పాఠశాల స్థాయి చెకుముకి సైన్సు సంబరాల గోడ పత్రికను జన విజ్ఞాన వేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబుతో కలిసి ఆవిష్కరించి మాటా డారు. నేడు పాఠశాల స్థాయి, 21న మండల స్థాయి, 28న జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు రమేష్ బాబు తెలిపారు. వచ్చే నెల 14, 15, 16వ తేదీల్లో రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్సు సంబరాలు జరుగునున్నట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు ప్రశ్నపత్రాలను పంపటం జరిగిందని, చెకుముకిని విజయవంతం చేయాలని ప్రధానోపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు షేక్ జాఫర్ , తల్లాడ రామచంద్రయ్య, డి.నాగరాజు, సోమ సురేష్ కుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త దొడ్డి సుధాకర్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పలువురు ముఖ్య నాయకులుఉన్నారు .
జనం సాక్షి @ దేవరకొండ

## సమగ్ర కుటుంబ సర్వే తనిఖీ




హుజూర్ నగర్ రూరల్, నవంబర్ 6 (జనంసాక్షి):
మండలంలోని వేపలసింగారం గ్రామం లో గ్రామ పంచాయతీ నందు సమగ్ర సర్వే తనిఖీ నీ అధికారులు చేపట్టారు. తనిఖీ చేపట్టి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ భాను నాయక్ , గ్రామ పంచాయతీ సూపర్వైజర్ జె శ్రీనివాస్ రెడ్డి, ఎనిమినేటర్స్ , గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు

పెన్ పహాడ్ నవంబర్ 06 (జనం సాక్షి) :
మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని, నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలని, రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే లారీలల్లో లోడ్ చేసి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. నిర్వాహకులు అడిగిన పలు సందేహాలకు సలహాలు సూచనలు అందించారు. అదేవిదంగా అనంతారం గ్రామంలో నేటి నుండి చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించి మాట్లాడారు ఈ సమగ్ర కుటుంబ సర్వే ఈనెల 18 లోపు పూర్తి చేయాలని సూపర్వైజర్లకు, ఎన్యుమరేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధరావత్ లాలూ నాయక్, ఎంపీడీవో జె. వెంకటేశ్వరరావు, ఏపియం అజయ్ నాయక్, ఏపీవో రవి, స్వరూప, శైలజ, చంద్రకళ , లలితమ్మ, గీత, రైతులు నాగయ్య, యలమంచి, ఎన్యుమారెటర్లు, తదితరులు పాల్గొన్నారు...



## దివ్యాంగులందరూ సభ్యత్వాన్ని తీసుకుని సంఘ ప్రతిష్టకు తోడ్పడాలి

హుజూర్ నగర్, నవంబర్ 6 (జనంసాక్షి):
దివ్యాంగులందరూ పట్టణ కమిటీ ద్వారా చేపట్టే సభ్యత్వాన్ని తీసుకుని సంఘ ప్రతిష్టకు తోడ్పడాలని పట్టణ వికలాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సామాజిక కార్యకర్త ఆకుల రాము అన్నారు. హుజూర్ నగర్ పట్టణ వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో టౌన్ హాల్లో వికలాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సామాజిక కార్యకర్త ఆకుల రాము చేతుల మీదుగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆకుల రాము మాట్లాడుతూ వికలాంగుల హక్కుల సాధన పోరాటంకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సంవత్సర చందా 100/- రూపాయలు చెల్లించి రసీదు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వికలాంగుల సంఘం అధ్యక్షులు మన్యం , మండల వికలాంగుల సంఘం అధ్యక్షులు ఇందిరాల , పెద్దలు పోనుగుపాటి , కాలం , బంటు పుల్లయ్య , మహిళా అధ్యక్షురాలు రూపా రాణి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ళు ఉచ్చులో పడకుండా జాగ్రత్తలు పాటించాలి

నల్గొండటౌన్, నవంబర్ 06(జనంసాక్షి)
సైబర్ జాగరుకత దివాస్ కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రంలోని సీనియర్ సిటిజెన్ మరియు రిటైర్ ఉద్యోగులకు డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ మరియు ఇంపర్సులేషన్ వంటి సైబర్ నేరాలపై అవగాహణ కల్పించిన సైబర్ క్రైమ్ డియస్పి లక్మి నారాయణ. ఈ సైబర్ నేరాలు మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీనీ ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు అనేక అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శ్రీమతి. శిఖాగోయల్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగురుకత దివాస్ పేరుతో మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పి గారి ఆదేశాల మేరకు “జాగరూక్ సీనియర్ సిటిజెన్” కార్యక్రమం పేరుతో సైబర్ క్రైమ్ డియస్పి లక్ష్మీనారాయణ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డియస్పి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ అనేది ప్రపంచ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య అని, సైబర్ నేరాలకు అనేక మంది గురి అవుతున్నరు. సైబర్ నేరగాళ్లు మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ప్రభుత్వ స్కీమ్స్, నఖిలి కరెంట్ బిల్, ఆన్లైన్ లో కొరియర్, లోన్ యాప్ మరియు వివిధ రకాల ఏపీకే ఫైల్స్ పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయక ప్రజలను సైబర్ బాధితులుగా చేస్తున్నారన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో గుర్తు తెలియని, కొత్త ఫోన్ నెంబర్ ల నుండి పరిచిత వ్యక్తి వీడియో కాల్ చేసి, వీడియో రికార్డు చేసి బెదిరించడం, పోలీసు అధికారులం, కస్టమ్స్ అధికారులం అని




కాల్స్ వస్తే భయదపడవద్దని, ఏ పోలీసు అధికారి వీడియో కాల్ చేయరని గుర్తించాలన్నారు.సోషల్ మీడియాలో ఏదైనా కొత్త లింక్ ఓపెన్ చేసే ముందు ఒకటికి, రెండు సార్లు చెక్ చేసుకోవాలని, కొరియర్, పార్సిల్ పేరుతో వచ్చిన కాల్స్ కు ఓటీపీ చెప్పారాదని అన్నారు. ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలన్నారు సైబర్ నేరగాళ్లు మారువేషంలో పొంచి ఉంటారాని గుర్తించాలన్నారు. సైబర్ మోసాల నుండి తప్పించుకోవడానికి అవగాహన ఒక్కటే మార్గమని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురి అయినట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి గాని, NCRP పోర్టల్ https://www.cybercrime.gov.in నందు లాగిన్ అయి ఫిర్యాదు నమోదు చేయాలన్నారు.



## డబుల్ బెడ్ రూం ఇండ్లను సందర్శించిన ఎమ్మెల్యే

దేవరకొండ, నవంబర్ 6(జనం సాక్షి)
దేవరకొండ పట్టణంలోని డబుల్ బెడ్ రూం కాలని వాసుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం ఆర్డబ్ల్యూఎస్ మరియు విద్యుత్ అధికారులతో కలిసి డబుల్ బెడ్ రూం ఇండ్లను సందర్శించారు. అనంతరం వారి సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మాజి ఎంపీపీ జాని యాదవ్, పి ఎస్ సి ఎస్ చైర్మన్ జాల నర్సింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, కౌన్సిలర్ జయ ప్రకాష్,యువజన కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజి సర్పంచ్ ముచ్చర్ల గిరి,పీడీ రాజు కుమార్,ఈ ఈ హుస్సేన్,డి ఈ విద్యాసాగర్,ఏ డి సైదులు, ఆర్డబ్ల్యూఎస్ డిఈ నాగేష్,మున్సిపల్ ఏఈ రాజు,పి ఆర్ ఏ ఈ శంకర్. ఏఈ.వివేక్ పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ కమిషన్ రైతుల శ్రేయస్సు లక్ష్యంగా పనిచేస్తుంది..

## రాష్ట్రరైతు సంక్షేమ కమిషన్ సభ్యులు.. చెవిటి వెంకన్న యాదవ్

## ఘనంగా సన్మానించిన... పెస్టిసైడ్. ఫెర్టిలైజర్ డీలర్లు





తుంగతుర్తి నవంబర్ 6(జనం సాక్షి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన రైతు సంక్షేమ కమిషన్ దేశానికే ఆదర్శంగా పనిచేస్తూ రైతు సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా ఉపయోగపడుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా తుంగతుర్తి వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఫస్ట్ సైడ్స్. ఫెర్టిలైజర్ డీలర్స్ అసోసియేషన్ తుంగతుర్తి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు సంక్షేమ కమిషన్ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఏర్పాటు కాలేదని అన్నారు. ముఖ్యంగా రైతు సంక్షేమ కమిషన్ రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని పని చేస్తుందన్నారు. దేశంలోనే ఒక్క తెలంగాణలోనే రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ను ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కమిషన్ ఎల్లవేళలా రైతు సంక్షేమం కోసం కృషి చేస్తూ రైతులను ఏ విధంగా రాజుగా చేయాలో లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. దేశానికి వెన్నుముక రైతు అని అలాంటి రైతు సంక్షేమం కోసం వారి ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతు వేసిన విత్తనం నాటి నుండి కోత పూర్తయ్యే వరకు ప్రభుత్వం అండగా ఉండి రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. రైతుకు కావలసిన విత్తనాలు. ఎరువులు అందుబాటులో ఉంచి రైతు శ్రేయస్సు కోసం పాటుపడతామన్నారు. రైతు సంక్షేమ కమిషన్ కు ఇంకా విధి విధానాలు రూపొందాలేదని త్వరలో విధివిధానాలు రూపొంది అమల్లోకి వచ్చినట్లయితే వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు సంభవిస్తాయన్నారు. ముఖ్యంగా రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ప్రతి పెస్టిసైడ్ డీలర్స్ రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను. మన్నికైన పురుగు మందులను మాత్రమే అమ్మాలని కోరారు . రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని రైతు సంక్షేమ కమిషన్ అధ్యక్షుడితోపాటు ఏడుగురు సభ్యులను ప్రభుత్వం నియమించిందని అన్నారు. తనను రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అ తన శక్తి వంచన లేకుండా రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతు శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తానన్నారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు బాలకృష్ణ తో పాటు తిరుమలగిరి. అర్వపల్లి. నాగారం. నూతనకల్లు. మద్దిరాల వ్యవసాయ శాఖ అధికారులు నాగేశ్వరరావు. గణేష్ .కృషకాంత్. మురళి. మల్లారెడ్డి. డివిజన్ పెస్టిసైడ్స్ ఫెర్టిలైజర్ తుంగతుర్తి డివిజన్ కమిటీ అధ్యక్షులు పూసపెల్లి యాదగిరి. ప్రధాన కార్యదర్శి సోమ వెంకన్న. గౌరవ అధ్యక్షులు గుండా ఈశ్వరయ్య. కోశాధికారి నాగిరెడ్డి. తోపాటు వివిధ మండలాల పెస్టిసైడ్ ఫెర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు





# మృతుల కుటుంబాలకు పరామర్శ

## మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

పెన్ పహాడ్ నవంబర్ 06 (జనంసాక్షి) :
మండల పరిధిలోని లింగాల గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,1969 తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు గార్లపాటి చిన్న చంద్రారెడ్డి కుమారుడు అరవింద్ రెడ్డి (సాఫ్ట్వేర్ ఇంజనీర్) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. అదే గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త కొండపర్తి గోపయ్య చారి తండ్రి కొండపర్తి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, పిఏ ప్రభాకర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్లు వెన్న సీతారాం రెడ్డి, నాతల జానకిరామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, మాజీ ఎంపిటిసి జూలకంటి వెంకటరెడ్డి, నాయకులు మారి పెద్ది శ్రీనివాస్, నల్లపు శ్రీనివాస్, దాచేపల్లి సుధాకర్, కేశిరెడ్డి రామకోటి రెడ్డి, రణపంగ సైదులు, రణపంగ నరసయ్య, గార్లపాటి సుధాకర్ రెడ్డి, బాదే ధర్మయ్య, ఉప్పల ఆనంద్, బాషా, నర్సింగుల వెంకన్న, మామిడి వెంకన్న, రణపంగ దుర్గయ్య, దాసరి శ్రీనివాస్, మామిడి నవీన్, బట్టిపల్లి మధు, కొన్నె వెంకన్న, గుండు మణిదీప్, నూకల వెంకన్న, సలిగంటి సీతారాములు, కుటుంబ సభ్యులు,తదితరులు ఉన్నారు.



# అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇవ్వద్దు

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, నవంబర్ 6 (జనంసాక్షి):
రామన్నపేటలో నిర్మించ తలపెట్టిన అదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇవ్వద్దని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ 8వ తేదీన ముఖ్యమంత్రి మూసి సుందరీకరణ పరిశీలన కార్యక్రమం గురించి వలిగొండ మండలం సంగెం గ్రామమునకు వస్తున్నారు. దానికి పది కిలోమీటర్ల దూరాన రామన్నపేట పట్టణ కేంద్రమునకు రావాలని, ఇక్కడ ఏర్పాటు చేయబోయే అదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ గురించి ఇక్కడి రైతుల, వర్తక వ్యాపారుల, కుల వృత్తిదారుల బాధలు వినాలని డిమాండ్ చేశారు. సిమెంట్ కంపెనీ వల్ల రామన్నపేట మండలంలోని గ్రామాలన్నీ పూర్తిగా ధ్వంసమై ఎడారిగా మారే పరిస్థితి ఉంది కావున ఎట్టి పరిస్థితుల్లో అదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇవ్వొద్దని మీరు సంగెం కు వచ్చే లోపే కంపెనీకి అనుమతులు ఇవ్వమని ప్రకటన చేసి బర్త్డే గిఫ్ట్ గా మా రామన్నపేట ప్రజలకు సంతోషకరమైన మాట తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్ రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు బొక్క మాధవరెడ్డి మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, సాల్వేర్ అశోక్, పున్న వెంకటేశం, ఎండి అమీర్ నాయకులు కన్నెబోయిన బలరాం, బద్దుల రమేష్, బత్తుల వెంకన్న, ఎస్ కె చాంద్, కూనూరు ముత్తయ్య, జాడ సంతోష్, మిర్యాల మల్లేశం, లవణం రాము, రామిని లక్ష్మణ్, బొడ్డు అల్లయ్య, ఎండి అజాజ్, జాల అమరేందర్ రెడ్డి, ఆవుల శ్రీధర్, బండ శ్రీనివాస్ రెడ్డి, మామిళ్ళ అశోక్, గంగుల రాఘవరెడ్డి, కంచి నరసింహ, బొడ్డుపల్లి రాజు, మామిళ్ళ కుమార్, వర్కల రమేష్, లవణ ఉపేందర్, ఎండి మోసాబ్, బాసాని రాజు, కల్లూరి నరేష్, ఎండి అంజాద్, కర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మాల మహానాడు రాష్ట్ర సదస్సు విజయవంతం

## -ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడిగా దగ్గుపాటి బాబురావు

హుజూర్ నగర్, నవంబర్ 6 (జనంసాక్షి):
పట్టణంలోని కౌడిన్య ఫంక్షన్ హాల్ నందు మాల మహానాడు రాష్ట్ర సదస్సు నిర్వహించారు. బుధవారం ఈ సదస్సుకు మాల మహానాడు జాతీయ రాష్ట్ర ముఖ్య నాయకులు హాజరైనారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వీర్జాల వేణు బలరాం అధ్యక్షతన హుజూర్ నగర్ జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ గా దగ్గుపాటి బాబురావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ జెఎసి సమావేశంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో మాల ఉపకులాలకు జరుగుతున్న అన్యాయాన్ని ముక్తకంఠంతో ఖండించారు. వర్గీకరణ అంశం పై న్యాయస్థానానికి పార్లమెంటులో చట్టం చేయాలని తెలిసి కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ కులాలతో ఆటలాడుకుంటున్నాయన్నారు. నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి తన వంతుగా నిస్వార్ధంగా పనిచేస్తానని తెలియజేశారు. సమావేశానికి వచ్చిన మాల కుల బంధువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎర్రమల రాములు, తాళ్లమల్ల హుస్సేన్, పోతుల జ్ఞానయ్య, నరసింహారావు, బెంజిమెన్ శ్రీను, కోల్లపూడి దయాకర్, రాములు, మాజీ ఎంపీపీ నిర్మల సైదులు, పున్నయ్య, నరేందర్, కామళ్ల క్రాంతి, కోటమ్మ, భిక్షంసావిత్రి, రాములు, దశరథ, హరీష్, వినోద్, కిషోర్, బాబు, అరుణ్, రాంబాబు, వెంకటేశ్వర్లు, ప్రవీణం, రవి, జాన్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 8న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ జాబ్ మేళా..

తుంగతుర్తి నవంబర్ 6 (జనంసాక్షి)



నిరుద్యోగ యువతీ యువకులు ఈనెల 8న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ భరత్ కుమార్ తెలిపారు బుధవారం తుంగతుర్తి లో మాట్లాడుతూ.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్,బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ పోస్టులకు ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఎగ్జిక్యూటివ్ కు నెలకు 18 వేల రూపాయలు,మేనేజర్ పోస్టుకు నెలకు 25వేల రూపాయలు జీతం ఉంటుందని, 22 నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు.శుక్రవారం (08-11-2024)సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మమతా హెూటల్ దగ్గర గల శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు.వివరాల కోసం 9110549902, 9966264936 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

# తాసిల్దార్ కార్యాలయంలో ఇష్టారాజ్యం



**ప్రైవేట్ వ్యక్తుల గుప్పెట్లో అధికారులు..**

**పక్కదోవ పట్టిన పనులు కాసులు ఇస్తే ఓకే లేకుంటే ఆలస్యమే...**

దమ్మపేట నవంబర్ 6 (జనం సాక్షి): దమ్మపేట మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులు ఆగడాలు పెచ్చుమీరుతున్నాయి.వారు చెప్పిందే వి వేధంగా పాటిస్తూ ప్రభుత్వ అధికారుల సైతం పనులు చేస్తున్నారు.కాసులు ఇస్తే పనులు పూర్తిచేస్తూ లేనియెడల పక్కన పెడుతూ కాలం వెళ్ళబుచుతున్నారు. ప్రైవేటు వ్యక్తుల దందాతో విసిగిపోతున్న ప్రజలు ప్రభుత్వ అధికారులకు చెప్పుకోలేక అసహనం వ్యక్తం చేస్తూ తాసిల్దార్ కార్యాలయంకు రావడమే మానేస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తుల గుప్పెట్లో ఉన్న అధికారులు, సిబ్బంది దళారుల కనుసన్నల్లో వెలుగుతూ అక్రమార్జనే ధ్యేయంగా పాల్పడుతున్నారని ప్రజలు వాపోతున్నారు.ప్రైవేట్ వ్యక్తులే కార్యాలయంలో పనులు చెక్కబడుతున్నారంటే వారి హవా ఏ స్థాయిలో ఉందో చెప్పకనే చెప్పొచ్చు తాసిల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని సర్వత్ర వినిపిస్తున్నాయి.ఇక్కడ ప్రైవేట్ వ్యక్తులు చెబితేనే అధికారులు సిబ్బంది పనులు చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రైవేటు వ్యక్తుల జోక్యం వలన ప్రజలకు త్వరితగతిన అందాల్సిన పనుల్లో ఆలస్యం అవుతుందని మధ్యవర్తుల ద్వారానే కొంతమంది అధికారులు సిబ్బంది బేర సారలకు దిగుతున్నారని స్తోమత లేకున్నా రైతులు అప్పుచేసి వారికి ముడుపులు ముట్టజెప్పి పనులు చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని మండలంలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు పలు సమస్యలపై తాసిల్దార్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న ముడుపులు చెల్లించనిదే ఏ పని కూడా జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ప్రభుత్వ అధికారుల కన్నా ప్రైవేటు వ్యక్తుల అజమహిసి ఎక్కువైందని మండలంలోని ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. కార్యాలయంలోని ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా మా సమస్యలు పట్టించుకోవడంలేదని ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి ప్రైవేటు వ్యక్తులను ప్రభుత్వ కార్యాలయాల్లో జోక్యం చేసుకోకుండా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విన్నవించుకుంటున్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి..

### మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం



నిడమనూరు ( జనం సాక్షి) మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లకు ప్రతి ఒక్కరు సహకరించాలని మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం కోరారు. ఈ సందర్భంగా మండలంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ మరియు కుల ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లకి గ్రామాల్లోని ప్రజలు ప్రతి ఒక్కరూ సహకరించి సర్వేను పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సర్వేలో మొత్తం 75 రకాల ప్రశ్నలతో గణకుల వివరాలు సేకరిస్తర న్నారు. సర్వే సమయంలో అధికారులు సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని ప్రభుత్వం స్పష్టంగా తెలిపిందనే విషయాన్ని ఆయన గుర్తుచేస్తూ. ఇట్టి సమాచారాన్ని అధికారులు ఎక్కడ కూడా బయట పెట్టరని వారు మీకు ముందుగానే వివరించి మీకు హామీ ఇచ్చి వివరాలను సేకరిస్తారన్నారు. ఇంటి యజమాని సర్వే నిర్వహించే అధికారికి సర్వే కి కావాల్సిన సభ్యుల ఆధార్ కార్డులు ,రేషన్ కార్డులు ,భూమి ఉంటే పాస్ పుస్తకాల వంటి పత్రాలను అందుబాటులో ఉంచుకొని సర్వే నిర్వహించే అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ శ్రీనివాస్ రెడ్డి, ముంగి శివమారయ్య, నర్సింగ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి



తిరుమలగిరి (సాగర్) నవంబర్ 06 (జనం సాక్షి) : గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డు లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందా లని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రకటించినందని తెలిపారు. గతంలో ఇక్కడ మ్యాచర్ వచ్చిన దాన్యం , మిల్లుకు పోయిన తర్వాత మ్యచర్ సరిగా లేదని దాన్యంలో కోతలు పెట్టారని, అలాంటివి జరగకుండా మిల్లర్లతో మాట్లాడాలని రైతులు ,మార్కెట్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను కోరారు. మిలర్లతో ఎలాంటి సమస్యలు ఎదురైనా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.ఈ కొనుగోలు కేంద్రంలో సన్నరకం ధాన్యాన్ని కూడా విక్రయించవచ్చు,గతంలో ఈ ఐకేపీ సంటర్లో దొడ్డురకం ధాన్యం కొనుగోలుకు పర్మిషన్ ఉందన్నారు .ఇప్పుడు దొడ్డురకంతోపాటు సన్నరకం దాన్యం కొనుగోలుకు ఒకటి, రెండు రోజులలో అనుమతులు లభిస్తాయని ఏపియం నర్సింహా తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపిడి శారద, ఇంచార్జ్ ఎంఆర్ఓ అనిల్ కుమార్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి, కృష్ణ నాయక్, లాలు నాయక్,మేరావత్ మునినాయక్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనుముల అంజి, డైరెక్టర్లు పాండు నాయక్, రాములు నాయక్, మంగమ్మతదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

**◆బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్..**

**◆స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి**



పి.ఏ.పల్లి నవంబర్,6 (జనంసాక్షి) పి.ఏ.పల్లి మండలంలోని అంగడిపేట స్టేజి వద్ద బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయం ను దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్,ఉమ్మడి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్గూరి వల్లపు రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బోగస్ హామీలతో అధికారంలోకి వచ్చిందని,అవన్నీ అమలు చేసేదాకా బిఆర్ఎస్ పార్టీ ఊరుకోదని ఆయన హెచ్చరించారు.రైతుల 2 లక్షల రుణమాఫీ,ఆరు గ్యారెంటీలు హామీలే తప్ప ఆచరణలో సాధ్యం కాలేదని ఆయన కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి ఎద్దేవా చేశారు.స్థానిక ఎన్నికల్లో తెలంగాణ ప్రజలే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రేటినేని ముత్యపు రావు,బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి మహేందర్, మండల పార్టీ నాయకులు మాద సుధాకర్ గౌడ్,కర్నాటి రవి, దేపావత్ నరేందర్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,రమావత్ రవి,దామోదర్, నారాయణదాసు వెంకన్న, శ్రీనివాస్ చారి,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## గాలికుంటు వ్యాధినివారణ టీకాలు వేయించాలి

### మండల పశువైద్యాధికారి డా.రుద్రాక్షి వినయ్ కుమార్

మాడ్గులపల్లి, నవంబర్ 6 (జనంసాక్షి): తెలంగాణ ప్రభుత్వం,పశు సంవర్ధక శాఖ,మాడ్గులపల్లి పశువైద్యశాల ఆధ్వర్యంలో మండలంలోని అన్నిగ్రామాలలో నిర్వహిస్తున్న పశువైద్యశిబిరాలలోపశువులకు గాలి కుంటువ్యాధి నివారణ టీకాలనుతప్పనిసరిగా వేయించాలని మండల పశు వైద్యాధికారి డా. రుద్రాక్షి వినయ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని తోపుచర్ల, ఇస్కబావిగూడెం, సీత్యాతండ, గ్రామాలలో ఏర్పాటు చేసిన ఉచితపశువైద్య శిబిరంలో గేదెలు,తెల్లపశువులుఆవులు, యెడ్లతో పాటు వాటిదూడలు,నాలుగునేలల వయస్సు కలిగిన పశువులకు గాలి కుంటువ్యాధి నివారణ టీకాలు వేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలం లోని రైతులుపశుపోషకులు ప్రభుత్వం అందిస్తున్న ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోనితమపశువులనుఆరోగ్యంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు వల్లెపు బిక్షం, వల్లపుదాసు వెంకటయ్య, బొమ్మపాలెం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ టేకులపల్లి మండల కమిటీ ఎన్నిక

## అధ్యక్ష, కార్యదర్శులుగా రామరాజు, సమ్మయ్య



టేకులపల్లి, అక్టోబర్ 6 (జనంసాక్షి): టి పి టి ఎఫ్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా బి రామరాజు, ప్రధాన కార్యదర్శిగా పి సమ్మయ్య తోపాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారం నందు జరిగిన టిపిటిఎఫ్ టేకులపల్లి మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అదేవిధంగా మండల ఉపాధ్యక్షులుగా ఎం.మోహన్ రావు, ఏ.వీరన్న, పి.నాగేశ్వరరావు, బి.వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా బి.మంగీలాల్, జి.నందా, పి.వెంకటే శ్వర్లు,జి.కుమారి జిల్లా కౌన్సిలర్లుగా ఏ.రామ్మూర్తి, ఎం.ప్రశాంతి, వి.భాస్కరరావు, సిహెచ్.లక్ష్మయ్య,ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఎం.వెంకటరామయ్య సభ్యులుగా జి.రమేష్, బి.నరేష్ లను ఎన్నుకోవడం జరిగిందని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.హరిలాల్ తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు ఎం.రామాచారి,జి.హరిలాల్ మాట్లాడు తూ జీవో 317లో స్థానికతను కోల్పోయి ఇబ్బందు లు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయు లను వారి యొక్క స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని,గిరిజన సంక్షేమ శాఖలోని అన్ని పండిట్,పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు కల్పించాలని, సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,సిఆర్టి లను రెగ్యులర్ చేయాలని,సిఆర్టిల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని,కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని, పెండింగ్ లో ఉన్న అన్ని డిఏలను విడుదల చేసి పిఆర్సి ఫిట్మెంట్ను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు బి.జగన్, బి.వాల్య,బుగ్గ వెంకటేశ్వర్లు, ఎర్రయ్య, రామారావు, కస్నా నాయక్ వసంతరావు, వీరన్న,శ్రీనివాస్ రావు, సమ్మక్క, స్వామి,రవి వర్మ,బిచ్య పాల్గొన్నారు.తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపీ నాయక్ పాల్గొని టిపిటిఎఫ్ చేస్తున్న ఉద్యమాలను అభినందిస్తూ మద్దతును ప్రకటించారు.




# గుంతల మయంగా జాతీయ రహదారి

## ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

**భద్రాచలం, నవంబర్ 6 (జనంసాక్షి):** భద్రాచలం నుంచి వెంకటాపురం వెళ్లే ప్రధాన రహదారిపై విపరీతమైన గుంతలు, అదేవిధంగా తూర్పు గ్రామంలో కూడా గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగా ఈ రహదారిపై ప్రయాణించేవారు ఈ గుంతల మయమైన రోడ్లమీద అవగాహన లేక ప్రమాదాలకు గురవుతున్నారు. వరదల కారణంగా, అధిక లోడులతో ఇసుక లారీలు విపరీతమైన వేగంతో వెళ్లటం వల్ల రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయి. అంతేకాకుండా తూరుబాక సమీపంలో కృంగిన వంతెన కోసం రోడ్డు డైవర్షన్ ఇస్తే ఆ డైవర్షన్ దాటుకొని ప్రధాన రహదారి ఎక్కే ముందే రోడ్లు అద్వానంగా తయారయ్యాయి. ప్రధానంగా తూరుబాక గ్రామంలో ప్రమాదపు మలుపుల వద్ద రోడ్లు అద్వానంగా తయారయ్యాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆ రోడ్డుకి మరమ్మత్తులు జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వే ను పరిశీలించిన ఆర్డీవో





టేకులపల్లి, అక్టోబర్ 6 (జనం సాక్షి): టేకులపల్లి మండలంలోని సులానగర్ గ్రామంలో సమగ్ర ఇంటింటి సర్వేను ప్రారంభించి నిర్వహిస్తుండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఆర్డిఓ డి మధు నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. సమగ్ర ఇంటింటి సర్వేను ఎలాంటి అవకతవక లకు తావు లేకుండా పగడ్బందీగా సర్వేను నిర్వ హించాలని ఆర్డిఓ ఆదేశించారు. మండలంలో సోషియో ఎకనామిక్ సర్వే సంబంధించి హౌస్ లిస్టింగ్ (ఇండ్ల జాబితా తయారీ) బుధవారం నుండి ప్రారంభించగా మండలం లోని మొత్తం హౌసెస్ 16356, కేటాయించిన ఎన్యుమారటర్స్ 109,సూపర్వైజర్ లు 11మంది, ఒక్కొక్క ఎన్యుమరేటర్ కు 150 నుండి 200 ఇంటి సర్వేలను చేయడానికి కేటా యించినట్లు, ప్రతి 10 మంది ఎన్యుమారటర్లకు ఒక్క సూపర్వైజర్ ను కేటాయించడం జరిగిందని తహసిల్దార్ నాగ భవాని తెలిపారు. ఈ సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఎంపీడీవో జి రవీంద్రరావు, ఎంపీ ఓ జక్కుల గాంధీ, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, గంజాయి పై పోలీసుల ఉక్కు పాదం

## మత్తు పదార్థాలు కనిపెట్టేందుకు శిక్షణ పొందిన జాగిలాలు

## ఎస్పి రోహిత్ రాజ్ ఆదేశాలతో టేకులపల్లి లో ముమ్మర తనిఖీలు







టేకులపల్లి, అక్టోబర్ 6 (జనం సాక్షి): ఎన్ని చెక్పోస్టులు పెట్టిన, పోలీసులు అడుగడుగునా వాహన తనిఖీలు నిర్వహిస్తు న్నప్పటికీ, నిత్యం ఏదో ఒక ప్రాంతంలో పట్టు పడుతున్నప్పటికీ మత్తు పదార్థాలు, గంజాయి సరఫరా కొనసాగుతూ ఉండడమే కాకుండా, మారుమూల ప్రాంతాలకు సైతం సరఫరా అవుతూనే ఉంది. పోలీసులు ముమ్మర తనిఖీలు చేస్తున్నప్పటికీ, ప్రజల సహకారం పూర్తిగా లభించకపోవడం, రాజకీయ జోక్యాలు పెరగడంతో గంజాయి సరఫరా నిరాటంకంగా కొనసాగుతోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ మత్తు పదార్థాలు, గంజాయిపై ఉక్కు పాదం మోపడానికి పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడమే కాకుండా శిక్షణ పొందిన జాగిలాలతో తనిఖీలు చేపట్టుటకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో టేకులపల్లి మండలంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు కని పెట్టేందుకు, మాదక ద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ ను కని పెట్టేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన జాగిలంతో బుధవారం తనిఖీ చేపట్టారు. టేకులపల్లి మండలంలోని పాత గంజాయి నేరస్తులు ఇళ్లల్లో, నిర్మానుష్య ప్రదేశాలలో జాగిలం హ్యాండ్లర్ వెంకటేష్ విస్తృతంగా తనిఖీ చేశారు. మత్తు పదార్థాలతో యువత భవిష్యత్తు నాశనమవుతుందని, అక్రమార్చనే ధ్యేయంగా నిషేధిత గంజాయిని రవాణా చేసే వ్యక్తులను పట్టించడానికి ప్రజలు సహకరించాలని, గంజాయి నిర్మూలనే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని సిఐ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎస్సై పి సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# ఏఐటీయూసీ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం..

బూర్గంపహాడ్ నవంబర్ 06 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాకలో ఏఐటీయూసీ 13వ మండల మహాసభలో ఐ టి సి పి ఎస్ పి డి ఎంప్లాయిస్ అండ్ క్యాజువల్స్ యూనియన్ ఇ 166 నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షులుగా ఎండి సాజిద్, ప్రధాన కార్యదర్శిగా సింగమనేని ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా 20 మందిని ఎన్నుకొన్నారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, మల్లికార్జున్, సిపిఐ మండల కార్యదర్శి మొవ్వ వెంకటేశ్వరరావు (లడ్డ), పేరాల శ్రీనివాసరావు, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కూనంనేని కృషివల్లే స్వచ్ఛ కార్మికులకు వేతనాలు

పాల్వంచ, నవంబర్ 06 (జనంసాక్షి) : కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులతో చర్చించి చేసిన కృషితోనే స్వచ్ఛ కార్మికులకు వేతనాలు అమలయ్యాయని స్వచ్ఛ కార్మికుల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బాలాజీ హుస్సేన్ తెలిపారు. బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ పేరుతో ఇంటింటి చెత్త సేకరిస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి మున్సిపాలిటీ నుంచి రూ.10వేల వేతనాలు చెల్లించాలని, హరితహారం పేరుతో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అనేక రోజులుగా ఏఐటీయూసీ సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళనలకు స్పందించిన తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని స్థానిక శాసనసభ్యులు కూనంనేని కోరగానే ఆయన ఉన్నత అధికారులతో మాట్లాడి తమకు పదివేల రూపాయల వేతనం గుర్తింపు కార్డులు జారీ అయ్యే విధంగా కృషిచేసారని అన్నారు. మొదటినుండి తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఆందోళనకు ఏఐటీయూసీ సిపిఐ అండగా నిలిచిందని పబ్లిసిటీ కోసం పాకులాడుతున్న వ్యక్తులు, సంఘాల పట్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలని, రానున్న రోజుల్లో మరిన్ని న్యాయమైన హక్కుల సాధన కోసం, 30మంది హెల్పర్లకు వేతనాలు, గుర్తింపు కార్డుల జారీ కోసం ఏ ఐ టి యు సి నాయకత్వంలో ఆందోళనలకు సిద్ధం కావాలని కార్మికులను కోరారు. తమకు వేతనాలు రాటానికి కృషిచేసి, సహకరించిన సిపిఐ, ఏ ఐ టి యు సి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగరాజు, పాషా, నాగేంద్రబాబు, సతీష్, లాలు, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.




## ప్రింటింగ్ ప్రెస్ దారుల నుండి టెండర్ల దరఖాస్తులకు ఆహ్వానం

భద్రాచలం, నవంబర్ 06 (జనం సాక్షి): ప్రభుత్వ గిరిజన ప్రాథమిక, ఆశ్రమ పాఠశాలల్లో విద్యనభ్యసించు విద్యార్థులకు 3వ తరగతి నుండి 5వ తరగతి వరకు సుమారుగా 5611 మంది విద్యార్థులకు 12, 06,224 పేజీల వర్క్ బుక్స్ ముద్రించి సరఫరా చేయుటకు గ భద్రాద్రి, ఖమ్మం జిల్లాలో గల ప్రింటింగ్ ప్రెస్ దారుల నుండి స్వల్పకాలిక టెండర్లుకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల ప్రింటింగ్ ప్రెస్ దారులు షార్ట్ టెండర్ ఫారాలను డిడి (టి డబ్ల్యూ) కార్యాలయం, ఐటీడీఏ, భద్రాచలం నుండి తగిన రుసుము డిడి రూపంలో చెల్లించి పొంద వచ్చుని ఆయన పేర్కొన్నారు. ఇట్టి టెండర్ పారాములను ఈనెల 12వ తేదీ సాయంత్రం 5 గంటల లోగ్గా సమర్పించాలని, 13 ఉదయం 11 గంటలకు ఐటీడీఏ భద్రాచలంలో టెండర్ ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు. పూర్తి వివరములకు ఉపసంచాలకులు (గి,,సం,, శాఖ) ఐటీడీఏ, భద్రాచలం కార్యాలయం వారి 970131 5526, 9182861609 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని పిఓ పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ పట్టణ కన్వీనర్ కో కన్వీనర్ గా ఆకోజు, రేపాక పూర్ణ

### హర్షం వ్యక్తం చేసిన భద్రాచలం బిఆర్ఎస్ శ్రేణులు



భద్రాచలం నవంబర్ 6 (జనం సాక్షి): బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం పట్టణ కన్వీనర్ కో కన్వీనర్ గా ఆకోజు సునీల్ కుమార్ రేపాక పూర్ణచంద్రరావులను నియమిస్తూ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావుకి నియోజకవర్గ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ కి మానే రామకృష్ణకి ధన్యవాదాలు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని, సీనియర్లు. జూనియర్లు. ఉద్యమకారుల సలహాలు సూచనలతో భద్రాచలం మండలంలో పార్టీని అభివృద్ధి చేస్తామన్నారు..

## రాష్ట్ర స్థాయి విలువిద్యలో సుజాతనగర్ విద్యార్థికి రెండో స్థానం



సుజాతనగర్ (నవంబర్ 6), జనంసాక్షి
ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి విలువిద్య పోటీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలానికి చెందిన జడ్పీహెచ్ఎస్ విద్యార్థికి రెండో స్థానం దక్కింది. ఏడవ తరగతి విద్యను అభ్యసిస్తున్న మండే కార్తీ వర్మ మండల పరిధి లోనీనాయకుల గూడెం గ్రామానికి చెందిన మల్లేష్ కుమారుడు. చదువు లోనూ మంచి ప్రతిభ ఉన్న కార్తీ విలువిద్య పోటీల్లోనూ తన తన అసమాన ప్రతిభ ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం విశేషం . అద్భుతమైన ఆట తీరుతో మండలానికి గుర్తింపు తీసుకు వచ్చిన కార్తీక్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ డి రవి ప్రతాప్,సిబ్బంది, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సిహెచ్ సుజాత, మాజీ ఎస్ఎంసి చైర్ పర్సన్ కొమారి కృష్ణ, పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు వీరభద్రం, గ్రామ పెద్దలు అభినందించారు... అంతర్జాతీయ స్థాయికి చేరుకుని దేశానికి రాష్ట్రానికీ మండలానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని ఆకాంక్షించారు.



## ఎడ్ల బంజర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పెనుబల్లి, నవంబర్ 6(జనంసాక్షి)**
పెనుబల్లి మండలం ఎడ్ల బంజర్ గ్రామంలో మంగళవారం ఐకెపి సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమరాజు ప్రసాద్ రావు, గ్రామ రైతులు గోపిశెట్టి సుబ్బారావు ఎడ్ల సుబ్బారావు, ఎడ్లనరసింహారావు లతో కలిసి ప్రారంబించారు, కార్యక్రమంలో నవజీవన్, ఏఈఓ భవాని, సిసి మోరంపూడి ప్రసాద్ , గ్రామ దీపిక దుర్గ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ అధికారుల వైఖరికి నిరసనగా సబ్ స్టేషన్ కు తాళం



**మాద్గులపల్లి,నవంబర్ 6 (జనంసాక్షి):** విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వైఖరికినిరసనగా వినియోగదారులు మండల కేంద్రంలోని133 సబ్ స్టేషన్ కు తాళం వేసినిరసన వ్యక్తంచేశారు. మాద్గులపల్లి మండల కేంద్రంలోని 133 కె.వి సబ్ స్టేషన్ నుంచి వెళు తున్న 33 కెవి విద్యుత్ తీగల కింద 11 కెవి లైన్ ఉండడంతో గాలి దుమారంతో పాటు చెట్లుతగల డంతో పలుమార్లు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలవడమే కాకుండా షార్ట్ సర్క్యూట్ సంభవించి ఇళ్లలో ని విద్యుత్ గృహపకరణాలు కాలిపోయి తీవ్రనష్టం వాటిల్లుతుంది. ఈవిషయమైపలుమార్లు విద్యుత్ శాఖఅధికారులకు విన్నవించి నప్పటికీ స్పందించడంలేదని ఆగ్రహించిన వినియోగదారులు బుధవారం మండల కేంద్రంలోని 133 కెవి సబ్ స్టేషన్‌కు తాళం వేసి నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా షార్ట్ సర్క్యూట్ బాధితుడు, విద్యుత్ వినియోగదారుడు ఆరూరి నరేష్ మాట్లాడుతూ మండల కేంద్రం లోని ఎస్సీ బీసీ కాలనీలలో నెలకొన్న పరిస్థితు లను ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ స్పందించకపోవడం తో విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సబ్ స్టేషన్ కు తాళంవేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి సమస్యనుపరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమం లో విద్యుత్ వినియోగదారులుముత్తారెడ్డి,నేలపట్ల వెంకటేష్, కట్టా బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

**- భద్రాచలం లో ఇసుక ర్యాంపుని ప్రారంభించాలి**



భద్రాచలం, నవంబర్ 6 (జనం సాక్షి): కూలి దొరకక పస్తులు ఉంటున్న భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని, పట్టణంలో వెంటనే ఇసుక ర్యాంపుని ఏర్పాటు చేసి భవనిర్మాణ కార్మికులకు పని చూపించాలని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నరసారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని సిఐటియు కార్యాలయం లో పట్టణ జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా భద్రాచలం అభివృద్ధి పై దృష్టి సారించడం లేదని ఆయన విమర్శించారు. సుమారు 5వేల మంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేక పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారని వాపోయారు. పక్కనే గోదావరి పారుతూ కావలసినంత ఇసుక నిల్వలు ఉన్నా, ఇసుక ర్యాంపు లేకపోవడంతో కార్మికులకు పని లేకుండా పోయిందన్నారు. వ స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఎన్నికల ముందు చేసిన వాగ్దానానికి అనుగుణంగా ఇసుక సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వ అధికారులు రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని వెంటనే ఇసుక రాంపును ప్రారంభించని పక్షంలో భవన నిర్మాణ కార్మికులను స్థానిక ప్రజలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు గడ్డం స్వామి, బండారు శరత్ బాబు, జి లక్ష్మణ్, అప్పారీ రాము, డి రామకృష్ణ, గుంజ చెన్నకేశవులు, గజ్జల రాజు, పిలక శివమ్మ, అజయ్ కుమార్, రాయల రాములు , శ్రీనివాస్,ఆది, పోసి , నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు




పాల్వంచ, నవంబర్ 06 (జనంసాక్షి) : వరుస దొంగతనాలకు పాల్పడుతూ పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న అంతర్‌రాష్ట్ర దొంగను పాల్వంచ పట్టణ పోలీస్‌లు అరెస్టు చేశారు. ఈ మేరకు బుధవారం నిందితున్ని మీడియా ముందు సిఐ వినయ్‌కుమార్ హాజరు పర్చి వివరాలు తెలిపారు. పాల్వంచ టౌన్ పోలీస్ మరియు జిల్లా సిసిఎస్ పోలీస్ వారు పాల్వంచ నవభారత్ ఏరియా జగ్గుతండా క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా పట్టు పడడం జరిగిందన్నారు. సదరు వ్యక్తిని విచారించగా అంతర రాష్ట్ర దొంగ అయిన కొత్తగూడెం హౌసింగ్‌బోర్డు కాలనీ మాలోత్ రూప్లాల్ అలియాస్ లాలు అలియాస్ సాయిగా గుర్తించారు. విచారణలో ఇట్టి వ్యక్తి మందా కళ్యాణి అనే మహిళతో కలిసి గతంలో పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 ఆగస్టు నెలలో సీతారాంపట్నం ఏరియాలో ఒక ఇంటి తాళం పగలగొట్టి బంగారు ఆభరణాలు దొంగతనం చేసినట్లు, అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో అమ్మవారి గుడిలో హుండీ పగలగొట్టి దొంగతనం చేసినట్లు, మహబూబాబాద్ కురవి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటి తాళం పగలగొట్టి బంగారు మరియు వెండి ఆభరణాలు దొంగతనం చేసినట్లు, మహబూబాబాద్ రూరల్ పీఎస్ పరిధిలో కంబాలపల్లి ఏరియాలో ఒక మోటార్ సైకిల్ దొంగతనం చేసినట్లు, బూర్గంపాడు పీఎస్ పరిధిలో ఒక యూనికాన్ బైక్ ను దొంగతనం చేసినట్లు, మరియు సెప్టెంబర్ నెలలో పాల్వంచ ఇందిరానగర్ కాలనీలో మరో పల్సర్ మోటార్ సైకిల్ దొంగతనం చేసినట్లు, అంతేకాకుండా రూప్లాల్ చుంచుపల్లి పీఎస్ పరిధిలో ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో ఒక ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో నగదు దొంగలించినట్లు, తల్లాడ పీఎస్ పరిధిలో ఒక ఇంటి తాళం పగలగొట్టి ఈ ఇద్దరు వ్యక్తులు నగదు దొంగతనం చేసినట్లు విచారణలో తెలిసింది. పట్టుబడిన ఇట్టి వ్యక్తి వద్ద నుంచి 8 తులాల బంగారు నగలు, రెండు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని నిందితుడిని జ్యూడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పరిచినట్లు తెలిపారు. ఇతనితో కలిసి దొంగతనం చేసిన మందా కళ్యాణి అనే మహిళను వారం రోజుల క్రితం పాల్వంచ టౌన్ పోలీసు వారు అరెస్టు చేసి రిమాండ్ చేయడం జరిగింది.

## కుంభం అరుణ మృతి బాధాకరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్



కొండమల్లేపల్లి నవంబర్ 6 ( జనంసాక్షి ) : కొండమల్లేపల్లి పట్టణంలో గల పాత ఊరిలో బుధవారం ఉదయం తెల్లవారు జామున కుంభం అరుణ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈమె భర్త కుంభం రామస్వామి కూడ కొద్దిరోజుల క్రితం మరణించారు.దేవరకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్ ఆమె భౌతిక కాయానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కోట్ల జగదీశ్ పటేల్,బూడిద మల్లేష్ యాదవ్, బిఆర్ఎస్ యువ నాయకులు ఇమ్మడి రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పాల్వంచ కళాకారుడు దాసరి వీరమోహన్‌కు

జాతీయ గౌతమి స్వర్ణనంది పురస్కారం

పాల్వంచ, నవంబర్ 06 (జనంసాక్షి) : పాల్వంచ కళాకారుడు దాసరి వీరమోహన్‌కు జాతీయ స్థాయిలో గౌతమి స్వర్ణానంది పురస్కారం 2024 ప్రశంసా పత్రం అందుకున్నారు. దాసరి వీర మోహన్ పాల్వంచలోని కేటీపీఎస్ 5వదశలో ఉద్యోగిగా పనిచేయుచున్నారు. కళా రంగంలో ఉన్న ఆసక్తితో గత 20 సంవత్సరాలుగా నాటకాలు, ఘంటసాల ఎస్పీ బాలసుబ్రమణ్యం పాటలు పాడుతూ సందర్భానుసారంగా నాటికలు రాస్తూ సామాజిక విషయాలపై కళారూపాలు ప్రదర్శిస్తున్నారు. ఈ క్రమంలో గత నెల టీజీ జెన్కో ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక పోటీలలో కేటీపీఎస్ 5 6 దశల నుండి వీరమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన మేరా భారత్ మహాన్ అనే నాటికకు ఆయనకు ఉత్తమ ద్వితీయ ప్రదర్శన బహుమతి వచ్చింది. నారద మహర్షి ఏకపాత్రాభినయంనకు ప్రత్యేక బహుమతి దక్కింది. అంతేకాకుండా హైదరాబాదులోని త్యాగరాయ గాన సభలో కేఎన్‌డి చారిటబుల్ ట్రస్ట్ మరియు విశ్వవిఖ్యాత ఆర్ట్స్ కల్చరల్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలలో పౌరాణిక నటన రచయిత గాయకుడి విభాగాలలో ఆయనకు గౌతమి స్వర్ణానంది పురస్కారం మరియు ప్రశంసా పత్రం అందుకున్నారు. ఇకముందు కూడా సామాజిక రాజకీయ విషయాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా దాసరి వీర మోహన్ పేర్కొన్నారు. కాగా ఆయనకు పురస్కారం రావడం పట్ల కేటీపీఎస్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందిస్తున్నారు.



# తుది శ్వాస వరకు మల్లయ్య కమ్యూనిస్టుగానే ఉన్నారు..

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ,కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.**

ఖమ్మం రూరల్, నవంబర్ 06:(జనం సాక్షి ) ఎత్తిన ఎర్రజెండా విడవకుండా తన తుది శ్వాస వరకు ఎర్రబోయిన మల్లయ్య కమ్యూనిస్టు గానే కొనసాగారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇటీవల మృతి చెందగా...బుధవారం ఖమ్మం రూరల్ మండలం కాచి రాజు గూడెంలో దశదినకర్మను నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన చిత్రపటానికి సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడారు... అనేక పార్టీలు అధికారం కోసం పుట్టి అవి పోగానే కనుమరుగవుతుంటాయన్నారు. కానీ కమ్యూనిస్టు పార్టీలు అధికారం కోసం కాకుండా తాడిత,పీడిత ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తాయన్నారు. అటువంటి పార్టీలో నిబద్ధత నిజాయితీ ఉంటాయని, ఆ సభ్యుడిగా మరణించిన తర్వాత కప్పే ఎర్ర జెండా గౌరవానికి చిహ్నంగా పేర్కొన్నారు. మల్లయ్య ను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర రామ్మూర్తి, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, పగిళ్ల వీరభద్రం, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటుకల రామకృష్ణ, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు పాసంగుల చంద్రరావు, సాదిక్ అలీ, పాలిత్య శ్రీను, అద్దంకి తిరుమలి, బట్ట బాబు, మల్లాది తిరుపయ్య, మారుతి వెంకటరమణ, బండి జనార్ధన్ ,బానోతు జగన్నాథ్, లింగాల వెంకటనారాయణ ,మాస్ లైన్ జిల్లా నాయకులు మలీదు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## జీవితభీమా జనసురక్షపై

# అవగాహన కార్యక్రమం

పాల్వంచ, నవంబర్ 06 (జనంసాక్షి) : మండల పరిధిలోని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో పూసుగూడెం బ్రాంచ్ మేనేజర్ బానోత్ రాజేంద్ర నాయక్ ఆధ్వర్యంలో జన సురక్ష జీవిత భీమాపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్ర నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భీమా సౌకర్యాలు వినియోగించుకోవాలని కుటుంబాలకు జీవిత భీమా చాలా అవసరం అని కేవలం అతి తక్కువ ప్రీమియం ఏడాదికి కేవలం రూ.20 రూ.436లు చెల్లించే సౌకర్యం ఉందన్నారు. ప్రమాదవశాత్తు వ్యక్తికి మరణం సంభవించిన, లేదా వైకల్యం పొందిన, వారి పై ఆధారపడిన వారికీ ఎంతో లబ్ధిచేకూరుతుందని, 18 నుండీ 70ఏళ్ళ వయస్సు కల్గిన వారు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి, సురక్ష భీమా పాలసీలకు అర్హులు అని అన్నారు. బ్యాంక్ లేదా పోస్ట్ ఆఫీస్‌లో ఎక్కడ అయినా ఈ జీవిత భీమా చేయించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ జన్ సురక్ష అవగాహనా కార్యక్రమం అక్టోబర్ 15నుండి జనవరి 15వరకు ఉండనున్నట్లు బ్రాంచ్ మేనేజర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ రాథోడ్, పంచాయతీ సెక్రటరీ కార్తీక్, అంగడీ టీచర్ వెంకట లక్ష్మీ ఉపాధ్యాయులు బికిషన్, సీత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకట్ రెడ్డి**



ఆత్మకూర్ (ఎస్ )నవంబర్ 06 (జనంసాక్షి) : ఐకెపి కేంద్రాలు ప్రారంభమై 20 రోజులు అవుతున్న నేటికీ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో ఐకెపి కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి కేంద్రాలు జిల్లా వ్యాప్తంగా ప్రారంభమై 20 రోజులు అవుతున్న ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని కాంటా వేసి వెంటనే లిఫ్ట్ చేయడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. కోసిన వరి ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలకు తీసుకువచ్చి రోజులు గడుస్తున్న ప్రభుత్వం మిల్లులు కేటాయింపు చేయకపోవడంతో ధాన్యం కాంటాలు కావడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. ఐకెపి కేంద్రాలలో బస్తాల కొరత లేకుండా చూడాలన్నారు. అకాల వర్షాల నుండి రైతులు పండించిన పంట ఐకెపి కేంద్రాలలో కొట్టుకుపోకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఎలాంటి షరతులు లేకుండా ఐకెపి కేంద్రాలకు వచ్చిన అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కింటా వరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించిందని దానిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండ శ్రీనివాస్ రెడ్డి, సోమిరెడ్డి దామోదర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు యాతాకుల మల్లయ్య, బెల్లంకొండ చక్రయ్య, మూల విజయ రెడ్డి, గంపల ఎల్లయ్య,రాచకొండ సైదులు, ములకలపల్లి సైదులు, అంకంవెంకన్న,మల్లమ్మ,లింగమ్మ,ముత్తమ్మ పాల్గొన్నారు.

# మణిగండ్ల గుట్టలను మైనింగ్ సంస్థలకు లీజుకు ఇవ్వొద్దు

**-గొర్రెలమేకల పెంపకందారులకు,భూమిలేని పేదలకు కేటాయించాలి**

**-గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కమిటీ**

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం**



వలిగొండ నవంబర్ 6 (జనం సాక్షి): మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామ రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 580లోని సుమారు 150 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మణిగండ్ల గుట్టను మైనింగ్ సంస్థలకు లీజుకు ఇవ్వకూడదని, గొర్రెల మేకల కాపారులకు, భూమి లేని నీరుపేదలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దయ్యాల నర్సింహ్మ,మద్దెపురం రాజు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గొర్రెల మేకల పెంపకందారుల సంఘం,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా,మండల కమిటీల ఆధ్వర్యంలో స్థానిక ప్రజ లతో కలిసి గుట్టలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ల రేపాకతో పాటు మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం,పైల్వాన్ పురం మాందాపురం,టేకుల సోమారం మొదలైన ఆరు గ్రామాలకు సంబంధించిన వేలాది గొర్రెల,మేకల మందలకు అనేక సంవత్సరాల నుండి పచ్చి మేతను అందిస్తున్న ఈ గుట్టలను ముప్పై సంవత్సరాల కిందట అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 559 జీవో ప్రకారం స్థానిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలకు మేతకోసం కేటాయించాలని పోరాడి సాధించుకున్నారని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం గొర్రెల మార్కెట్ కోసం పది ఎకరాల స్థలం కేటాయించిందని గుర్తు చేశారు. సహజంగా ఏర్పడ్డ ప్రకృతి సంపదను నాశనం చేసి చెట్లను నరికి,మట్టిని తవ్వి,గుట్టల అవశేషాలను మాయం చేసే ప్రయత్నాలను ఆయా గ్రామాల ప్రజలు ఐక్యంగా ఉండి తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.అక్టోబర్ 20న నిర్వహించిన గ్రామసభలో జిల్లా పర్యావరణ శాఖ అధికారులు స్థానికేతరులతో పెట్టుబడిదారులకు అను కూలంగా తీర్మానాలు రాయించే ప్రయత్నాలను స్థానిక ప్రజలు నిరసన తెలిపగా అక్కడి నుండి అధికారులు వెళ్లిపోయారని తెలిపారు.ఈ గుట్టలను మైనింగ్ సంస్థలకు లీజుకు ఇవ్వడం వల్ల పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం వల్ల పంట పొలాలు దుమ్ము దూళితో నిండి నాశనం అవుతాయని అన్నారు. దాంతోపాటు గొర్రెలు, మేకలు, పాడి పశువులు శ్వాస జీర్ణకోశ వ్యాధు లతో గర్భస్రావాలతో అనేక రోగాల బారిన పడి మరణిస్తాయన్నారు.ప్రజలు క్యాన్సర్, చర్మకారక రోగాలతో అనారోగ్యం పాలై ఆస్థినష్టంతో పాటు ప్రాణనష్టం జరుగుతుందని వివరించారు.ఈనెల 8న మూసి పర్యటన కోసం వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి గార్లకు ఇట్టి విషయాలను వివరించి గుట్టలను లీజుకు ఇచ్చే ప్రక్రియను నిలిపి వేయుటకు ప్రజలందరూ దరఖాస్తులు ఇవ్వాలని కోరారు.ప్రభుత్వం గుట్టకు వెళ్లేందుకు దారిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జీఎంపిఎస్ మండల కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కల్కూరి రామచందర్, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి కొమ్ము స్వామి,స్థానిక మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్,మదర్ డైరీ చైర్మన్ మల్లేష్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బాలస్వామి,దంతూరి రవిశంకర్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు, రేపాక ముత్యాలు,గుడిసె వెంకటేష్, వనగంటి శంకరయ్య,నల్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటి సహాయకులకు సర్టిఫికెట్లు అందజేత

చిట్యాల సెప్టెంబర్ 06(జనం సాక్షి)బీ చిట్యాల మండలం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నాడు గ్రామ మంచినీటి సహాయకులు శిక్షణ కార్యక్రమంలో నాలుగో రోజు ప్లంబింగ్ పంపుసెట్ల రిపేరు హ్యాండ్ పంపు రిపేరు నీటి నాణ్యత అవగాహన పరీక్ష శిక్షణ పూర్తి చేసినవారికి ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శాంతకుమారి సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డి ఈ ఈ ఆకారపు నర్సింహ,ఎంపీడీవో జయలక్ష్మి, ఏఈఈ అరుణ్ కుమార్,నీటి నాణ్యత శిక్షకులు వీరారెడ్డి,క్రాంతి కుమార్,ఉపేందర్ గ్రామ మంచినీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ఐ మధుని శాలువతో సన్మానిస్తున్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి**



గుర్రంపోడు మండలం నవంబర్ 6 (జనంసాక్షి): మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కూనూరు. సైదిరెడ్డి వేముల. యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



**నూతన వధూవరులను ఆశీర్వదించిన మేడి హరికృష్ణ**

చిట్యాల సెప్టెంబర్ 06(జనం సాక్షి) చిట్యాల మండల కేంద్రానికి చెందిన చింతల మత్స్యగిరి వారి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వరించిన ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ.ఈయొక్క కార్యక్రమంలో ఆయన వెంట దూదిగామ సిద్ధు,చిన్నపాక వెంకన్న,మట్టిపల్లి లింగస్వామి,దూదిగామ శివ,మేడబోయిన సైదులు,జాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ల వెల్లంలలో అంగడి ప్రారంభం




చిట్యాల సెప్టెంబర్ 06(జనం సాక్షి) చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామంలో బుధవారం నాడు నూతనంగా ఏర్పాటు చేసిన అంగడి ప్రారంభోత్సవానికి మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్ మాజీ ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మయ్య నేత పాల్గొని ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ అంగడి ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని అలాగే చుట్టుపక్కల గ్రామాల నుండి ఉపాధి కోసం ఎక్కడో వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే అంగడి ఏర్పాటు చేసి ప్రజల అవసరార్థం కోసం అన్ని రకాల సరుకులు అంగడిలో అందుబాటులోకి ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మజ్జూరి అజయ్ కుమార్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు రుచికరమైన భోజన సదుపాయం కల్పించాలి

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి..**





మిర్యాలగూడ,నవంబర్ 06(జనం సాక్షి) వినియోగదారులకు రుచితో కూడిన నాణ్యమైన భోజన సదుపాయం కల్పించి వారి మనసు చురగొనాలని ఎమ్మెల్యే అన్నారు, బుధవారం నాడు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి హెూటల్-ఎమ్-గ్రాండ్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,బీఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు....

# దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పోరాడిన జంపాల స్ఫూర్తి తో ఉద్యమాలను ఉధృతం చేస్తాం

భువనగిరి కలెక్టరేట్ ,నవంబర్ 6 ( జనం సాక్షి) విద్యార్థుల సమస్యలు పరిష్కరించినట్లయితే జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేస్తామని పిడిఎస్ యు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు గడ్డం నాగరాజు బేజాడి కుమారులు హెచ్చరించారు.ఆలేరు ఎస్ ఆర్ కళాశాలలో జంపాల 50వ వర్ధంతి సభలో మాట్లాడారు.చీకటి గండ్ల అడవిలో రాజ్యం చేతిలో బలైన విద్యార్థి మేధావి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ అని నివాళులర్పించారు.విద్యార్థుల హక్కుల కోసం, సకల జనుల సమస్యల పరిష్కారం పోరాడిన ఉస్మానియా యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్ట్, విప్లవ విద్యార్థి నేత జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ని ఎమర్జెన్సీ పేరుతో ఇల్లందు ప్రాంతం చీకటి గండ్ల అడవిలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కర్కశంగా కాల్చి చంపిందనీ వక్తలు జోహార్లు అర్పించారు. ప్రసాద్ 50వ వర్ధంతి సందర్భంగా ఆలేరు.లోని ఎస్.ఆర్. జూనియర్ కాలేజీలో పి.డి.ఎస్.యూ. జిల్లా అధ్యక్షులు రాచకొండ ఉదయ్ అధ్యక్షతన సభ నిర్వహించారు. 3 సంవత్సరాలుగా స్కాలర్ షిప్స్ రాక కాలేజీలు మూసేసే స్థితికి విద్య వ్యవస్థ మారిందనీ, డిగ్రీ కాలేజీల యాజమాన్యాలు బకాయిలు విడుదల చేయాలని రోడ్ల మీదకి వచ్చిన దుస్థితిలోకి రాష్టం నెట్టివేయబడిందని, ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో జంపాల స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ. మాజీ జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ కమటం రమేష్, సాత్విక, శ్రావణి, రమ్య, కల్పన, దివ్య, నరేష్, కృష్ణ, అరుణ్, రాజు, కిరణ్, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.